సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

శనివారం, ఏప్రిల్ 13, 2024

డిజిటల్



- ధాన్యం కొనుగోలు, నీటి సరఫరాపై సమీక్ష
- కృత్రిమ నీటి కొరతను సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు
- ధాన్యం కొనుగోలులో తరుగు తీస్తే వెంటనే చర్యలు
- ధాన్యం పక్కదారి పట్టించే మిల్లర్లపై నిఘా పెట్టాలి
- ధాన్యాన్ని పూర్తిగా ఆరబెట్టాలని రైతులకు విజ్ఞప్తి

## సీఎం రేవంత్‌రెడ్డి

# కీలక ఆదేశాలు



## కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద డబుల్ బెడ్రూమ్ లబ్ధిదారుల ఆందోళన

- కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద ఉద్రిక్తత
- ఆందోళనకు దిగిన గజ్వేల్ డబుల్ బెడ్రూమ్ లబ్ధిదారులు
- ఒక్కరికి కూడా ఇంటిని అందించలేదని ఆగ్రహం

3 లో..



## సునీతామహేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

జ్యోత్స్నా శివారెడ్డి





తెలంగాణ ప్రభ, ఢిల్లీ : ఢిల్లీ మద్యం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సీబీఐ కస్టడీకి రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టు అనుమతి ఇచ్చింది. సీబీఐ ఐదు రోజుల కస్టడీని కోరగా.. మూడు రోజులకు కోర్టు అనుమతి ఇచ్చింది. శనివారం నుంచి ఈ నెల 15 వరకు సీబీఐ కవితను విచారించనుంది. మద్యం కేసులో కవితను తమ కస్టడీకి అప్పగించాలని కోరుతూ సీబీఐ పిటిషన్ దాఖలు చేసింది. అందులో కీలక అంశాలు పేర్కొంది. ఈ కేసులో కవిత చాలా కీలకమని పేర్కొంది. ఆమ్ ఆద్మీ పార్టీకి ఆమె రూ.100 కోట్లు చెల్లించారని కస్టడీ పిటిషన్‌లో పేర్కొంది. జాగృతి సంస్థకు శరత్ చంద్రారెడ్డి రూ.80 లక్షల ముడుపులు ఇచ్చారని పేర్కొంది. శరత్ చంద్రారెడ్డిని కవిత బెదిరించినట్లు అందులో పేర్కొంది.

- మూడు రోజుల పాటు అనుమతి ఇచ్చిన కోర్టు
- 15వ తేదీ వరకు విచారణ

## సీబీఐ కస్టడీకి

# కవిత

# సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

**తెలంగాణ ప్రభ, హైదరాబాద్ :** ధాన్యం కొనుగోలు అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. ధాన్యం కొనుగోలు, పలుప్రాంతాల్లో నీటి సరఫరా ఇబ్బందులు తన దృష్టికి రావడంతో ముఖ్యమంత్రి సీరియస్ అయ్యారు. కృత్రిమ నీటి కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. ఉద్దేశ్యపూర్వకంగా గేటెడ్ కమ్యూనిటీలకు ఎక్కువ నీరు, బస్తీలకు తక్కువ నీటిని విడుదల చేసే సిబ్బందిపై నిఘా పెట్టాలన్నారు. అలాగే ధాన్యం కొనుగోలులో తరుగు తీస్తే వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం పక్కదారి పట్టించే మిల్లర్లపై నిఘా పెట్టాలన్నారు. ఎంఎస్‌పీ (కనీస మద్దతు ధర) కంటే తక్కువకు కొనుగోలు చేయవద్దని ఆదేశాలు జారీ చేశారు.




శుక్రవారం ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రైతులు అమ్ముకునే ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్లు, ట్రేడర్ల ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయాలన్నారు. వారికి కస్టమ్ మిల్లింగ్ నిలిపివేసి బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని ఆదేశించారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు తమ పరిధిలోని మార్కెట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు సజావుగా సాగేలా చూడాలన్నారు.

కొన్నిచోట్ల తేమ ఎక్కువగా ఉందని వ్యాపారులు, మిల్లర్లు ధరల్లో కోత పెడుతున్నారని.. తమ దృష్టికి వచ్చిందన్నారు. కాబట్టి రైతులు కూడా ధాన్యాన్ని మార్కెట్లకు తెచ్చే ముందు ఆరబెట్టాలని సూచించారు. కల్లాల నుంచి నేరుగా మార్కెట్‌కు తరలిస్తే తేమ శాతం ఎక్కువగా ఉంటుందని... కాబట్టి ధాన్యం ఆరబెట్టేందుకు మార్కెట్ యార్డులోనే తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మార్కెట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు.

తాగునీటి సరఫరా కోసం ఉమ్మడి జిల్లాలకు నియమించిన సీనియర్ ఐఏఎస్ అధికారులు ధాన్యం కొనుగోళ్లను కూడా పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల సమయం కావడంతో ఉద్దేశ్యపూర్వకంగా వచ్చే ఫిర్యాదులపై దృష్టి సారించాలన్నారు. అన్ని పట్టణాలు, నగరాల్లో నీటి సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. ఎండాకాలం దృష్ట్యా నీటి సరఫరాపై దృష్టి సారించాలన్నారు. ఫిర్యాదులు వస్తే తాగునీటి సరఫరాను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలన్నారు.

## అజ్మతుల్లా హుస్సేన్‌ను కలిసిన గిరిధర్ రెడ్డి



**తెలంగాణ ప్రభ (ఎల్లారెడ్డిపేట) :** గంభీరావు పేట మండల కేంద్రానికి చెందిన వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మత్ ఉల్లా హుస్సేన్ ను తన స్వగ్రామమైన గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం తన నివాసంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వంగగిరిధర్ రెడ్డి కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర వడ్డబోర్డు చైర్మన్ గా ఎన్నికై మొదటిసారిగా వచ్చిన సందర్భంగా కలవడం జరిగిందని గిరిధర్ రెడ్డి తెలిపారు.



## నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ కమిటీ ఎన్నిక

**తెలంగాణ ప్రభ (ఇల్లంతకుంట) :** జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య గారి సూచన మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు అన్నాడి సత్యనారాయణ రెడ్డి ఇల్లంతకుంట మండల అధ్యక్షుడిగా సాదుల నిరంజన్ నీ నియమించడం జరిగింది. శుక్రవారం నాడు నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వడ్డిక అనిల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధిగా మక్కయ్య

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండలం చేతనగర్ గ్రామానికి చెందిన శ్రీ గంధం మక్కయ్య బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధిగా ప్రకటించి నియామక పత్రాన్ని హైదరాబాద్ లో ని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ చేతులమీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఆయన పార్టీలో చేసిన సేవలను గుర్తించి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ యువతకు బిజెపి పార్టీపై అవగాహన కల్పిస్తూ భారతీయ జనతా పార్టీ గెలిపే లక్ష్యంగా పనిచేయాలని యువతకు దిశ నిర్దేశం చేయడాన్ని గుర్తించి ఆయనకు రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధిగా నియమించడం జరిగిందన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ కు కృతజ్ఞత ధన్యవాదాలు తెలుపుతున్నన్నారు. ఆయన వెంట దివాకర్, స్వామి యాదవ్ బాన్సువాడ నియోజకవర్గ ఓబిసి కన్వీనర్ నాగం సాయిలు , బీజేపీపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా కాంగ్రెస్ కమిటీల ఎన్నిక

**25వ వార్డు కమిటీ ఎన్నిక..**

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** సిరిసిల్ల పట్టణం 25వ వార్డు కాంగ్రెస్ మహిళ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణ అధ్యక్షురాలు వెలుముల స్వరూప, 25వ వార్డు కౌన్సిలర్ కుడిక్యాల రవికుమార్ ఈ కమిటీని ప్రకటించారు. 25వ వార్డు మహిళా కమిటీ అధ్యక్షురాలుగా మామిడాల భావన, ఉపాధ్యక్షురాలు బైరి గోదావరి, కార్యదర్శి మేర్గు నందిని కోశాధికారి సబ్బని లత, ప్రచార కార్యదర్శి మార్గం లహరి, సహాయ కార్యదర్శి ఎలగం సుజాత, కార్యవర్గ సభ్యులుగా భారత్ సుశీల, గుండ్లపల్లి లక్ష్మి, బండారి విజయ, సబ్బని అనిత, బైరి రమ్య, వడ్డెపల్లి రజిత, వొడ్నాల లత, బత్తుల లాస్య, బోమ్మెన లక్ష్మి, ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మడుపు శ్రీదేవి, మాజీ కౌన్సిలర్ అడేపు చంద్రకళ, బ్లాక్ అధ్యక్షురాలు పద్మ, టౌన్ ప్రధాన కార్యదర్శి కోడం అరుణ, కోడం సుధా, నాయకులు వంగరి దత్తు, మేర్గు మహేష్ పాల్గొన్నారు.

**37వ వార్డు కమిటీ ఎన్నిక..**

37 వ వార్డులో పట్టణ ఉపాధ్యక్షురాలు గా సామల రోజాని మహిళ అధ్యక్షురాలుగా సామల గీత నియమించారు. ఉపాధ్యక్షురాలు కే.వసుందర, ఎలగొండ మనెవ్వ, కోశాధికారి పి.లావణ్య, కార్యదర్శి ఏ.వైష్ణవి, సహాయ కార్యదర్శి పి.పద్మ, క్యాషియర్ ఏ.లాస్య, సభ్యులు సామల నాగరని, యెలగొండ ఉమ, జక్కని మల్లీశ్వరి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మడుపు శ్రీదేవి, మాజీ కౌన్సిలర్ అడేపు చంద్రకళ, బ్లాక్ అధ్యక్షురాలు పద్మ, టౌన్ ప్రధాన కార్యదర్శి కోడం అరుణ, కోడం సుధా పాల్గొన్నారు.





## సునీతామహేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### జ్యోత్స్నా శివారెడ్డి

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో జీడిమెట్ల, పేట్ బషీరాబాద్ లో ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల సమావేశం లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్యోత్స్నా శివ రెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు. మన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీ ఇచ్చి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి పున్నారెడ్డి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిషోర్ రెడ్డి మేడ్చల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడం సుజన్, ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్, వినయ్, పృధ్వీరాజ్, రాజేష్ ముదిరాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఎకరాకు రూ.25వేలు పరిహారం చెల్లించాలి

### మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి



**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండలంలోని యాద్గర్ పూర్ సోంపూర్ టాక్లి గ్రామాలలో మూడు రోజులు క్రితం కురిసిన అకాల వర్షం వడగళ్ల వానతో కురవడంతో రైతుల పంట నష్టపోవడం జరిగిందని బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పంట పొలాలను పరిశీలించారు. ప్రకృతి వైపరీత్యాలతో జరిగే నష్టం ఎక్కువగా ఉంటుందన్నారు ఆయన మాట్లాడుతూ.. పంట పొలాలను సర్వే చేసి పంట నష్ట వివరాలను ప్రభుత్వానికి పంపాలని అధికారులకు ఆదేశించారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు ఆయన వెంట జెడ్పిటి శంకర్ పటేల్, జిల్లా కోఆప్షన్ మెంబర్ సిరాజుద్దీన్, ఉమ్మడి మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఎజాజ్ ఖాన్, మాజీ ఏఎంసీ చైర్మన్ గంగాధర్, మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, నాగరాజు గౌడ్, చాకురే గంగాధర్ దిగంబర్ పటేల్, మాజీ సర్పంచులు గోపు సాయిలు, గౌతమ్, మువ్వ శేఖర్, కోడిచర్ల మల్లేష్ దిగంబర్ పటేల్, ఆయా గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



### వర్ని మండలంలో

**తెలంగాణ ప్రభ (వర్ని) :** వర్ని మండలంలోని చందూరు లక్ష్మీ సాగర్ తాండా, మేడిపల్లి, లక్ష్మాపూర్, చందూరు జలాల్పూర్ హుమ్నాపూర్ గోవూర్ గ్రామాలలో మూడు రోజుల క్రితం కురిసిన వడగండ్ల వానతో దెబ్బతిన్న పంటలను మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించి, రైతులతో మాట్లాడారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వ ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట ఉన్న స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, అధికారులు ఉన్నారు.

# బంగారు మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

.

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని బి.వై.నగర్ బంగారు మైసమ్మ ఆలయంలో బిఆర్ఎస్ నాయకులు దార్ల సందీప్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం విగ్రహ ప్రతిష్ట జరిపారు. హాజరైన మాజీ ఎంపీ వినోద్ కుమార్, టే స్కబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావ్, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. సకల జనులను సౌఖ్యంగా చూడాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు. బంగారు మైసమ్మ ఆలయం వద్ద ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం తో పాటు కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించి నట్లు దార్ల సందీప్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ కౌన్సిలర్ దార్ల కీర్తన సందీప్, కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్ , కల్లూరి లత మధు పలురు ప్రముఖులు పాల్గొన్నారు.



### న్యాయవాదులకు


# కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కోరుట్ల బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపి అభ్యర్థి టి. జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయ వాదులకు అన్ని విధాల అండగా ఉంటుందని,ప్రజలు మార్పును కోరుకోవడం జరుగుతుందని,కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ మోసపూరిత హామీలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని, నిజామాబాద్ పార్లమెంట్ ఎంపిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని గెలిపించాలని, నిత్యం ప్రజల మధ్య ఉండే వ్యక్తి జీవన్ రెడ్డి గారని,ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో ఎల్లప్పుడూ ముందుంటారనీ,నిజామాబాద్ పార్లమెంట్ ఎంపిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారికి ఒక్క అవకాశం ఇవ్వాలని,కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయవాదుల సమస్యలన్నింటిని పరిష్కరిస్తుందని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభిమానమే కొలమానం

- పదవులు ఆనందాన్ని ఇవ్వవు
- చలనచిత్ర నటుడు సోనూ సూద్
- నటుడు సోనూసూద్ మర్యాదపూర్వకంగా కలిసిన హైకోర్టు న్యాయవాది నరేష్

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** అభిమానమే కొలమానమని, పదవులు ఆనందాన్ని ఇవ్వవని ప్రముఖ చలనచిత్ర నటుడు సోను సూద్ అన్నారు. శుక్రవారం సారధి స్టూడియోలో సోనూసూద్ తో హైకోర్టు న్యాయవాది, వెన్నెల ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుంకర నరేష్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సుంకర నరేష్ మాట్లాడుతూ కరోనా సమయంలో కరోనా బాధితులకు, సమాజానికి చేసిన సేవను గుర్తిస్తూ రాష్ట్రపతి కోటాలో సోనూసూద్ ను రాజ్యసభ సభ్యులుగా నియమించాలని కోరుతూ భారత రాష్ట్రపతికి రాసిన లేఖ రాసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ అంశంపై అప్పట్లో జాతీయస్థాయిలో చర్చ జరిగిన విషయం విధితమే. ఈ విషయమై అప్పట్లో రాష్ట్రపతి కార్యాలయం కేంద్ర హోంశాఖకు లేఖ రాస్తూ ఈ విషయంపై వెంటనే స్పందించాలని కోరడమే కాకుండా ఆ విషయాన్ని అధికారికంగా తనకు తెలియజేశారని వివరించారు. దీంతో స్పందించిన సోనూ సూద్ మాట్లాడుతూ మీలాంటి వారి అభిమానం ముందు పదవులు నాకు ఆనందాన్ని ఇవ్వవని చెప్పారని నరేష్ తెలిపారు. సోనూసూద్ మానవత్వానికి మారుపేరని సుంకర నరేష్ కొనియా





# ఎంసెట్ కోచింగ్ పేరిట సెకండ్ ఇయర్ క్లాసులు

### సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్

**తెలంగాణ ప్రభ, (హనుమకొండ) :** ఇంటర్మీడియట్ కార్పొరేట్ కాలేజీలు రూల్స్ కు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ చెప్పారు.
వేసవి సెలవుల్లో ఎంసెట్ కోచింగ్ పేరుతో సెకండ్ ఇయర్ క్లాసులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. శుక్రవారం ఆయన హనుమకొండ లోని తన ఆఫీసులో మీడియాతో మాట్లాడారు. హనుమకొండలో స్టూడెంట్లకు వేసవి సెలవులు ఇవ్వకుండా క్లాసులు నిర్వహిస్తున్న కాలేజీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్ రాకముందే జరుపుతున్న అడ్మిషన్లను రద్దు చేయాలని కోరారు. ఈ ఏడాది నుంచి ఇంటర్ అడ్మిషన్లను ఆన్లైన్ ద్వారా చేపట్టాలని, తెలంగాణలో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలుచేసి, కార్పొరేట్ కాలేజీల ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఒక కాలేజీకి పర్మిషన్ తీసుకుని, అనేక బ్రాంచులు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.



# కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద డబుల్ బెడ్రూమ్ లబ్ధిదారుల ఆందోళన

**తెలంగాణ ప్రభ, (గజ్వేల్) :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. గజ్వేల్ కు చెందిన డబుల్ బెడ్రూమ్ లబ్దిదారులు ఫామ్ హౌస్ గేట్ వద్ద ఆందోళన చేపట్టారు. లక్కీ డ్రాలో 1,100 మంది పేర్లను తీశారని... వీరిలో ఒక్కరికి కూడా ఇంత వరకు డబుల్ బెడ్రూమ్ ఇంటిని అందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్ రావు, ఒంటేరులను కలిసినా ప్రయోజనం లేకపోయిందని చెప్పారు. అధికారుల చుట్టూ కాళ్లు అరిగిపోయేలా తిరిగామని... ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గజ్వేల్ లో ఉన్న తాము ఏం పాపం చేసుకున్నామని ప్రశ్నించారు. తాము ఇక్కడకు వచ్చి ఎంతో సేపు అవుతున్నా కేసీఆర్ నుంచి కనీస స్పందన కూడా రాలేదని చెప్పారు. గేట్ వద్ద ఉన్న తమకు ఫామ్ హౌస్ లోపల నుంచి ఫోన్ కాల్ కూడా రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.